
# మూడు ముళ్ళు

"నన్ను చూసికూడా చూడనట్టుగా వెళ్ళిపోయావ్ గదూ !" అని ఆరోపించింది అనూరాధ. ఆమె అట్లా "వెళ్ళిపోయావ్ గదూ!" అంటునప్పుడు వచ్చే ఆ కనుబొమల ముడినీ, ఆ గొంతులోని నేరారోపణలో అంతర్లీనమైన వ్యంగ్యాన్నీ, రవ్వంత పొడుగు సాగే ఆ గొంతుకనూ చూసి కాబోలు పెదాలు కొద్దిగా తెరచి నవ్వుతున్నాడు ఆవిడగారి ఆయనగారు.

నేను ఆమె పిలచినా పలక్కుండా, చూడకుండా వెళ్లిపోలేదని నచ్చచెప్పటానికి విఫల ప్రయత్నం చేస్తున్నాను. చివరికి నన్ను నేనే పరీక్షించి చూసుకోవాలనుకొని ఆనాటి సాయంకాలాన్ని మళ్ళీ జ్ఞాపకం చేసుకున్నాను.

ఆ నాడు శనివారం అనుకుంటా- ఇంతకు ముందు అనూరాధ కూడా అదే అంది - మధ్యాహ్నం ఒంటిగంటకే స్కూలు వదిలినా టీచర్ల మీటింగు ఏదోవుండటంవల్ల మూడింటికి యింటికి చేరేసరికి, నా ఆలోచనల నా పి ఐదడుగుల గులాబీచెట్టంత ఎత్తున్న నా శ్రీమతి గులాబీ రంగు చీరలో, నా ఆలస్యానికి తెచ్చుకున్న ఎర్రగులాబీ మొహంతో, లేతగులాబీ ముళ్ళవంటి మాటల దొంతరలతో ఆక్షేపణా పరిమళాన్ని వెదజల్లి, ఢిల్లీకి వెళ్ళిపోతున్న నా బాల్యమిత్రు డొకడు, సాయంత్రం ఆరింటికి నాంపల్లిలో కలుసుకొమ్మని కబురుచేశాడని సెలవిచ్చింది. అన్నింటికీ సరేనని వెళ్లి కాళ్లూ, చేతులూ కడుక్కుని వచ్చేసరికి వంటింట్లో శ్రీమతి భోజనం వడ్డించి కూర్చుంది. అంతకు ముందే టిఫిన్ చేసి వుండటంవల్ల మళ్ళీ ముద్ద గొంతులోకి దిగుతుందనే నమ్మకం లేక పోయినా నేను తిననంటే మళ్ళీ ఎక్కడకోపం వచ్చిపోతుందోనని భయంకొద్దీ వెళ్లి కంచం ముందు కూర్చున్నాను. యమ ప్రయత్నంతో మొదటి ముద్దమింగాను. తరువాత అసాధ్యమై ఓ గుక్క మంచినీళ్ళు ఖాళీ చేశాను. అప్పటి నించీ నా ప్రవర్తనను అతి జాగ్రత్తగా గమనిస్తున్న శ్రీమతి నీళ్ళగ్లాసు ముందునుండి తీసి తన పక్కనపెట్టుకుని ముందు అన్నం తినమంది. ఇన్ని సినిమాలు చూస్తున్నాను గదా, ఈ మాత్రం నటించలేనా అన్న ధీమాతో వెంటనే నేను ముఖం మార్చి "అబ్బా" అని మూలిగాను. శ్రీమతి గాభరాగా "ఏమిటి" అంది "నోరంతా పూత పూసింది. అన్నం సమలదావటంలేదు, షుశీ" అన్నాను. అందుకు ఆవిడ అర్జెంటుగా మంచినీళ్ళ గ్లాసు అందించి". "అన్నంమెత్తగా పిసికిస్తాను. చల్లపోసుకు తినండి రెండు ముద్దలు. తరువాత మాజీఫలం తెప్పిస్తాను పక్కింటి పిల్లవాడితో" అంది. చివరికి బ్రహ్మ ప్రయత్నం మీద ఆమెను తిననని ఒప్పించి, సగం గ్లాసుడు చల్ల మాత్రం తాగి లేశాను.

తరువాత ఆవిడ నాకు తన అనుభవాలన్నీ వివరించి చెప్పింది. వాళ్లింట్లో ఎవరెవరికి ఎప్పుడెప్పుడు ఏఏవిధంగా నోళ్లు పూతపూచిందీ, దానికి వాళ్ళు ఎన్నెన్ని అవస్థలుపడి లంఖణాల వంటిని పట్టవలపి వచ్చిందీ, డాక్టర్ల దగ్గర్నించి తెచ్చిన మందులు వాడటంవల్ల పూత ఏవిధంగా మరింత ఎక్కువైందీ, చివరికి మాజీ ఫలమే పరమౌషధమని వాళ్ళే విధంగా అనుభవ పూర్వకంగా గ్రహించిందీ ఓపికతో సెలవిచ్చింది. ఆమె ఎంత నేపట్లాచెప్పిందో తెలియదు, కాని వాళ్ళ తాతయ్య చిన్నతనం



సంగతి ఏదో నాచెవిన వినిపిస్తుండగా కాబోలు నేను వాస్తవ ప్రపంచపొలిమేరలుదాటి నిద్రలోకి గెంతాను. నిద్రలేచేసరికి ఐదున్నర దాటింది.

"ఏమిటీ ఆలోచిస్తున్నావ్?" అంది అనూరాధ కాఫీ కప్పు నా వేపు జరుపుతూ.

"ఆ వేళ నీ పిలుపు నాకెందుకు వినిపించలేదో పరిశీలిస్తున్నాను" అన్నాను.

"ఎందుకుట?" అంది ఆవిడ, గెడ్డం క్రింద నాలుగు వేళ్ళువంచి!

"స్టేషనుకు చేరేతొందరలో సుల్తాను బజారు ఇరుకు వీధి గుండా, రద్దీని తప్పుకుంటూ గబగబా నడుస్తున్నాను. నాకు విన్పించింది ఎవరిదో కేక. వెనక్కి తిరిగి చూశాను. కాని ఎవరూ కనిపించక పోవటంతో మళ్ళీ నడక సాగించాను." అన్నాను.

"నమ్మను." అందామె అవిశ్వాసంగా.

"నా ఖర్మ!" అన్నాను కసిగా.

ఆవిడ ఒక పట్టాన నమ్మదు. నాకు అంతకంటే అశ్రద్ధ. ఆమెను నమ్మించే తీరుతెన్నులు మాధవమూర్తికి బాగా తెలుసు. అందువల్లే అతడి దగ్గిర అంత హృదయ పూర్వకంగా నివసించగలుగుతోంది. అది నాకు చేతకాకపోవటమే మా జీవితాల నిట్లా, పక్కపక్కగా సాగనిస్తోంది. అదిగో! ఆమె ముఖం మళ్ళీ మారుతోంది. అదే జాలి! నా అబద్ధాన్ని తెలుసుకునికూడా నేను బాధపడటం తన కిష్టం లేదన్నట్టు ఉన్నతమైన

ఏదో దయతో ఓదార్పుగా నావేపు చూస్తోంది. మళ్ళీ నన్ను సంతోషపరచాలని ప్రయత్నం. అందుకు కృతజ్ఞత అవశ్యం అనిపిస్తుంది.

"ఊc! పెళ్ళిసంగతేమైందింతకూ" అన్నాడు మాధవమూర్తి.

"చెడిసింది" అన్నాను, సిగరెట్టు రాలుస్తూ. మూలన టేబుల్‌మీదున్న సిగరెట్ పాకెట్ మా ముందు పెట్టి, బుక్‌షెల్ఫులోంచి ఏదో పుస్తకం తీసుకుని పక్కగదిలోకి నిష్క్రమించింది అనూరాధ.

నేను చెప్పటం ప్రారంభించాను.

మొదట కృష్ణమోహన్ నా కేమౌతాడో చెప్పాను. తరువాత వాణ్ణి ప్రేమించిన - ప్రేమించాననుకున్న - పద్మకుంజ వయస్సూ, క్వాలిఫికేషన్సూ చెప్పాను. ఇంతలో అనూరాధ గదిలో రేడియో మొదలైంది. బహుశా మా సంభాషణను వినదలచుకోక రేడియో చప్పుడును తనకు కవచంగా వుపయోగించుకుంటుందేమోనన్న ఆలోచన వచ్చి మాయమైంది.

"కృష్ణ ఎప్పుడూ తెల్లబట్టలే వేస్తాడు. అతనికి ఎప్పుడో ఎవరో చెప్పారట - నల్లటి వాళ్లు తెల్లటి దుస్తులు వేసుకుంటే బావుంటారని-కాని ఆ లెక్కన అతను మరీ నల్లగా వుండడు-కొంచెం చామంచాయ. తలవెంట్రుకలు బిరుసు. అవి మెత్తబడటానికి చాలా నూనెలు, క్రీములు ఉపయోగిస్తాడు.

"పేరును బట్టి మనిషి అందం నిర్ణయం కాదనే కృష్ణమోహన్ వాక్యాన్ని పద్మకుంజ బలపరుస్తుంది. ఆమె బాగా తెలుపు. అంటే ఏ తెలుపునైతే అందానికి ఒరవడిగా పెట్టుకుంటారో అంతకన్నా తెలుపు. అందువల్ల ఆమె స్నో, పౌడర్లకు నోచుకోకపోగా మొహం లోని ఆ తెలుపు తగ్గాలని ఆరాటం. కొంచం లావు. "ముద్దబంతి" అంటుంటాడు కృష్ణమోహన్ ఆమెను. ఆమె ఎడంచేతికి ఆరు వేళ్ళున్నాయి. తలవెంట్రుకలు బాగా పెరిగి మోకాళ్ళదాకా జారినై. గొంతు మాత్రం అద్భుతంగా వుంది, కృష్ణమోహన్‌కు ఆమెగొంతు లతామంగేష్కర్ గొంతులాగా విన్పించిందట. ఆమె సంగీత సాధన చేస్తే మంచిగాయని అయ్యేదేమో. కాని పాడేటప్పుడు ఆమెమొహం వికారమౌతుందిట. అందువల్ల ఆమె ఎప్పుడూ పాడటానికి ప్రయత్నించలేదు. అందుకు బదులుగా పుస్తకాలు చదువుతూ వుండేది. చేతికి దొరికిన ఏ రకం పుస్తకమైనా సరే చదవందే విడిచేదికాదు. ఈ మధ్యన రెండేళ్ళనించీ పుస్తకం పట్టిన పాపాన పోలేదు. చదువుతుంటే ఆమె మొహం కోతిలా గుంటుందన్నాడట వాడు."

పక్క గదిలో ఏదో పడిన చప్పుడైంది. నేనే గదికి దగ్గరగా వుండటంవల్ల వెంటనేలేచి వెళ్ళాను. అనూరాధ చేతిలోంచి పుస్తకం జారిపడింది. టేబుల్ ఫాన్ గాలికి పుస్తకంలో పేజీలు తిరిగిపోతున్నాయి. ఆమె ముంగురులు కదులుతున్నాయి. పైట కొద్దిగా తొలగింది. అంతవరకూ పుస్తకం పట్టుకున్న కుడిచెయ్యి మంచం పట్టెమీద వాలింది. నుదుటిమీద ఒకే ఒక చిన్న ముడత ఏదో రహస్యాన్ని వెల్లడి చేయబోతున్నట్లున్న పెదవులు.

ఇన్నేళ్ళ సాంఘిక జీవితంవల్ల ఎక్కువ కాలం ఆ గదిలో ఆమెను ఒంటరిగా చూడటం మంచిది కాదని గ్రహించి వెంటనే ఈవలి కొచ్చాను.

"ఏమైంది?" మాధవమూర్తి ప్రశ్న.

"మీ ఆవిడ నిద్రపోతోంది."

"చప్పుడు?" అతడు పళ్ళికిలించాడు.

"పుస్తకం క్రింద పడింది," కళ్ళుమూసుకున్నాను, హమ్మయ్య అనుకున్నాను.

"ఎక్కణ్ణించి?" సహనం నశిస్తోంది.

"ఆమె చదివే ఇంగ్లీషు నవల - చేతినించి జారింది."

"ఏ నవలో? ఆమె ఏవేవో చదువుతూంటుంది."

"ఏమో తెలియదు. అందామనుకున్నాను. కాని మాధవమూర్తి గదిలోకి వెళ్ళి అవేం పుస్తకమో చూస్తే, ఈ గొడవలో ఆమె నిద్ర పాడైతే...

"ఆఫ్ హ్యూమన్ బాండేజీ" అన్నాను.

"మాం నవల గదండి చాలా లెంతీగావుంది. నేను ఓ ముప్పై పేజీలు చదివి వదిలేశాను."

చిరు నవ్వాలి గనుక నవ్వాను.

"తలనొప్పిగా వున్నట్టుంది మీకు, అట్లా గున్నారు."

"లేదండి, బాగానే వున్నాను" అన్నాను. కాని కోపంతో ముఖం వికృతంగా మారి నట్టుంది.

"సారిడన్ వేసుకుని ఓ కప్పు కాఫీ తాగండి." అంటూ లేచివెళ్లి అనూరాధను కేకేశాడు మాధవ మూర్తి.

"వద్దండీ" అన్నాను బ్రతిమాలు కున్నట్టు. కాని అతడుమాత్రం లోపలికివెళ్ళి అనూరాధను లేపుతున్నాడు. 'మొన్నటి సారిడన్ బిళ్ళ ఎక్కడుందో వెదక'మని.

నేను "వెడుతున్నానండీ, అర్జంటుపనుంది" అంటో కేకేసి ఈవలికి పరుగెత్తాను.

* * *

ఆ సాయంత్రం మా యింటి కొచ్చాడు మాధవమూర్తి.

"మీ రప్పుడేదోమాట్లాడుతూ మధ్యలోవచ్చేశారు" అన్నాడు పైకి నవ్వానుకాని, అట్లాంటి అనవసరపు విషయాన్ని తిరిగి కంటిన్యూ చెయ్యటం, దాని కోసం అత నింత దూరం రావటం నచ్చలేదు. తప్పదు కనక మిగతా కథ చెప్పేశాను.

"ఏముందండి, వాడూరికే ఆ పిల్లతో తిరుగుతుండేవాడు. వాళ్ళింటికి వెడుతుండేవాడు, ఆ పిల్లకూడా వాళ్ళ తల్లితో కలిసి వీళ్ళింటికి వస్తుండేది. వీడు పుస్తకాలలో ప్రేమలేఖలు దాచి ఆమె కందిస్తుండేవాడు. ఒకటి రెండుసార్లు వీళ్ళు కలిసి సినిమాలకు కూడా వెళ్ళేరు. సరే, ఎటూ పెళ్ళి చేసుకోబోతున్నారు కదా అని. ఎవరూ వాళ్ళను అభ్యంతర పెట్టలేదు. కాని మొన్న పెళ్లిగొడవ ఎత్తేవరకు వాడు ప్లేటు మార్చాడు. "నే నేం పెళ్లిచేసుకుంటానని మీకుమాటివ్వలేదు. అమెను నాస్నేహితురాలను కున్నాను" అన్నాడు. ఇరువైపుల వాళ్ళూ వాణ్ణి బ్రతిమాలీ, భయపెట్టీ ఒప్పించాలని చూశారు. కాని వాడు ససేమిరా కాదన్నాడు. రెండురోజుల్లో వాడు దానికేం నూరిపోశాడోకాని అదికూడా "అతడి కిష్టంలేని పెళ్ళి బలవంతంగా చేయటం మంచిదికాదు. నే నొప్పుకోను దీనికి" అంటూ పారాయణం మొదలెట్టింది. కాని వాళ్ళ తిరుగుళ్ళు లోక ప్రసిద్ధం. వాడే చేసుకోనంటే మరోడెవ్వడు ముందుకొస్తాడు ? అందుకని దానిఅన్నా, అన్నగారి స్నేహితులూ కలిసి వీడి వెంట పోరు పడ్డారుట. ఎన్నోరకాల నచ్చచెప్పారట, చేసుకోకపోతే వాడికి క్షేమం లేదన్నారట. కానివాడు విశ్వవిజేతలా చిరునవ్వు నవ్వాడట.

"ఆ చివరి విషయం నాకుసరిగ్గా తెలియదు. స్టంటు నడిచే సమయంలో మాత్రం అటువాళ్లు నలుగురూ, ఇటు వాళ్లు నలుగురూ కలియబడ్డారు. కర్రలు విరిగాయి. మావాడికి తలమీద గాయం తగిలింది. ఇప్పుడు వాడు తలకట్టుతో మరీ హీరోలా కనిపిస్తాడు. కాని పాపం, పద్మకుంజ అన్నగారికి మాత్రం మోకాలి చిప్ప పగిలింది.

"మావాడు నిన్ననే హాస్పిటల్‌నుంచి డిశ్చార్జి అయ్యాడు. పద్మకుంజ అన్నయ్య కూడా రేపో ఎల్లుండో చేతిలో స్టిక్కుతో యివతలి కొస్తాడట.

మాధవరావు పెద్దగా నవ్వాడు.

"వాళ్ళిద్దరూ ఆదర్శ ప్రేమికుల్లా వుంది." అన్నాడు.

మా ఆవిడ ఇద్దరికీ కాఫీ తీసుకొచ్చింది. తను కూడా ఓగ్లాసు తెచ్చుకుని ప్రక్కన కూర్చుంది.

"మీ కథవింటే నాకింకో కేసు జ్ఞాపకం వస్తోంది". అన్నాడు మాధవమూర్తి.

నాకు బాగా విసుగ్గావుంది. లేచి పోదామనుకున్నాను. కాని మా ఆవిడ "చెప్పండి విందాం" అంది చాలా జిజ్ఞాసగా. ఇతడు చెప్పాడు :

"ఇది చాలా పాత విషయం సుమండీ, అంటే నేను ఆనర్సు చదివిన రోజులనాటి మాట. అది ఆనర్సు ఫైనలియరు అనుకుంటాను. మాక్లాసుమేటు ఒక డుండేవాడు. సన్నగా, పొడుగ్గా, అమాయకమైన చూపుల్తో. వాణ్ణి చూడగానే ఎవరైనా "వీ డొట్టి నోట్లో నాలిక లేనివాడు" అని సరిగ్గా అంచనా వెయ్యగలిగేవాళ్లు. వాడూ నేనూ, నరసింహం అనే

యింకొకడూ ఒకే రూంలో వుండేవాళ్లం. నరసింహానికో చెల్లె లుండేది. ఆ వూళ్లోని ఓ గర్ల్స్ హాస్టల్‌కు వార్డెన్‌గా.

నరసింహం పైకి చాల టీవిగా బ్రతికేవాడు. డ్రైక్లీనర్సుకి తప్ప ఇతర్లకి బట్టలు వెయ్యలేదు. ఇంపోర్టెడ్ హెయిర్ ఆయిల్స్ తప్ప మరేమీ వాడక పోయ్యేవాడు. పేస్టు తప్ప మరే పళ్ళ పొడీ వుపయోగించి ఎరుగడు. ఇవి నేను చూసినవి. వాడి చెల్లెలు కూడా ఇట్లాంటి నవ నాగరికతలో వాడికేమీ తీసిపొయ్యేది కాదుట. ఆమె వీడి స్నేహితులతో కలిసి బలే షికార్లు కొడుతుండేదిట. అందువల్ల ఆ స్నేహితులు వీడి సగం ఖర్చులు తామే భరించేవాళ్లు. సరే, ఆమె ఖర్చులు ఎటూ వాళ్ళవే. ఒకనాడు నరసింహం ఈ "నోట్లో నాలికలేనివాడి" దగ్గిరకొచ్చి తన చెల్లెలికి ట్యూషన్ చెప్పవల సిందిగా బ్రతిమాలాడు. నెలకు అరవై రూపాయ లన్నాడు, రోజుకో గంటన్నాడు. ఇంటర్మీడియేట్ చదువుతోం దన్నాడు. కేవలం ఇంగ్లీషు మాత్రమే నన్నాడు. నెల నెలా అరవై రూపాయలూ, రోజూ ఆమె సౌందర్యం కళ్ళ జూడొచ్చునని వీడు సంతోషంతో అంగీక రించాడు. నరసింహం మిత్రు డొకడు వీణ్ణి రోజూ కార్లో ఆమె దగ్గిరకు ట్యూషన్‌కు తీసి కెళ్ళేవాడు. ట్యూషన్ టైం రోజూ రాత్రి తొమ్మిదిన్నర నించి పదిన్నర. వాడట్లా హాయిగా రోజూ వెళ్ళి వస్తుండేవాడు.

తరువాత రెణ్ణెళ్ళకి నా పరీక్షలై పోయాయి. నేను మా వూరికి వచ్చేశాను. వాడు మాత్రం ఆశగా ఆమెకు ట్యూషన్‌కు వెళ్ళేవాడట. తరువాత మూడునెల్లదాకా వాడి సమాచారం ఏమీ తెలియలేదు. ఈ మధ్యలో నాకు టైఫాయిడ్ రావటం వల్ల నేను కూడా ఎటూ వెళ్ళలేక పోయాను. ఆ ఆగస్టులో వాడు మా గ్రామానికి, సరాసరి మా యింటికి వూడి పడ్డాడు.

"మధూ ! వాళ్ళు నన్ను మోసం చేశారు" అంటూ నన్ను వాటేసుకుని ఏడిచాడు.

"వాడు అట్లా ట్యూషన్ చెప్పుతున్న నాల్గో నెలలోనే నరసింహం వాడితో సరసాలు మొదలెట్టేడట. ఒకనాడు నరసింహం వీడితో "ఏంబ్రదర్ నువ్విట్లామోసం చేస్తావనుకోలేదు. నేను కేవలం మాచెల్లెలికి ట్యూషన్ కోసమే నిన్నువెళ్ళమన్నాను. నీది చాలామంచి బిహేవియర్ అనుకున్నాను. నీ అంతస్తు కూ మా అంతస్తుకూ ఎట్లా కలుస్తుందనుకున్నావు: మాచెల్లెలు అమాయకురాలు కదా అని ఆవిధంగా మోసంచేస్తావా ! ఈ సంగతి తెలిస్తే మా నాన్న దాన్నే మంటాడో ?"

మా వాడికి నాలుక తడారిందట.

"ఏం" అన్నాడట వీడు.

"ఏమిటా, నీ మూలకంగా మాచెల్లెలికి నెలతప్పింది " అన్నాడుట.

ఇంకేం చెప్పను మావాడి గతి. తను కాదని మావాడు లబోదిబో మన్నాడుట. నోరు మూసుకుని తాళిగట్టకపోతే ప్రాణాలు దక్కవన్నాడుట వాడు. ఆ చెల్లెలు కూడా వీడే నందట. చివరికి ఓనాటి సుప్రభాతాన నరసింహం వీణ్ణి కార్లో తీసుకెళ్ళి ఆ చెల్లెలికి మూడు ముళ్ళూ వేయించాడుట వీడిచేత."

నేను మా ఆవిడవైపు చూశాను. ఆవిడ ముఖం పాలిపోయివుంది.

* * *

అర్ధరాత్రి దాటింది. జీరో వాటు బల్బు మసగ్గా వెలుగుతోంది. ప్రక్కనే టేబుల్ ఫాన్ తిరుగుతోంది. మా ఆవిడ హాయిగా నిద్ర పోతోంది. గది ఒంటరిగా, మనసు గజిబిజిగా వున్నాయి.

వందమంది కృష్ణమోహన్‌లు, పద్మకుంజలు గుంపులు గుంపులుగా నోట్లో నాలిక లేనివాళ్లు, నరసింహం చెల్లెళ్ళు కనిపించారు. పలకరించారు. నేను వాళ్ళలో ఒక్కడిగా ఫీలయ్యాను- మరుక్షణం సడెన్‌గా వాళ్ళంతా మాయమై పోయారు. నే నొంటరిగా లేను. అది రాత్రి గాదు. జీరోవాటు బల్బు లేదు, పక్కన పంకా లేదు.

ఆ వూరూ, ఓ చిన్న గదీ, ముందున్న వేపచెట్టూ, దాని పైకి దట్టంగా చలిచీమలు ఎగబాకటం ఆ వేపచెట్టు బాక్‌గ్రౌండ్ బంధ

పైని నిల్చుని, వంగి, కాళ్ళు కడుక్కోటానికి నీళ్ళు ముంచుకుంటోన్న అనూరాధ...

అనూరాధ చిత్రాలు వేసేది. పత్రికలకు పంపి డబ్బుకూడా గడించేది. ఓనాడు అద్దె వసూలు చెయ్యటానికి నా గదిలోకి వచ్చింది. నేనప్పుడు మామిడిపళ్ళు తింటూ టెంకలు ఓ కాగితంలో వేస్తున్నాను. నా పనిని చూసి మొదట నవ్వుకొంది ఆవిడ. తరువాత తన చూపు నేను టెంకలు వేస్తున్న కాగితంమీద పడింది.

ఆ కాగితంలోని బొమ్మ అంత విలువ లేనిదైందా అన్నట్టుగా చూసింది. తరువాత చాలా వుద్రేకంగా ఆ బొమ్మ గురించి ఓ వుపన్యాస మిచ్చింది. నాకు ఆ వుపన్యాస మేమీ అర్థం కాకపోయినా ఆ బొమ్మ వేసింది ఆమేనని. ఆ బొమ్మకు ఏదో బహుమతి కూడా వచ్చిందని మాత్రం స్పష్టమైంది. చిత్రకళ గురించి ఏమీ తెలియనందుకు నన్నామె అసహ్యించుకున్నట్టుంది. కాని జాపాననే అనుకోవాలి మరి. "ఆ పేర్లన్నీ మానేసి అసలు విషయం చెప్పుదూ" అన్నాను. అది నేను చేసిన పొరపాటు. కాని నాతో మాట్లాడే తీరుమాత్రం మార్చింది. చాలా అవసరమైన విషయాలు క్లుప్తంగా మాట్లాడి వెళ్ళిపోయ్యేది. నా ముందర నవ్వటం అసలు మానేసింది. పుస్తకాలు అరువు తీసుకోవటం కూడా తగ్గించింది. "ఆఫీసు పనితో తీరుబడి లేకుండా పోతోంది. మీకేం మీరు స్టూడెంట్లు. ఎన్ని పుస్తకాలైనా చదువగలరు" అంది నిష్ఠూరంగా.

ఆ వేళ ఆమెను అనునయించాలనుకున్నాను. మా మధ్యన ఈ పొరపొచ్చాలు, అఘాతాలు ఏర్పరచకూడదని నిర్ణయించుకున్నాను. వాళ్ళ యింటికి వెళ్ళి అన్ని విషయాలూ స్పష్టంచేసి వెయ్యాలనుకున్నాను.

"మా నాన్న ఏమన్నా అంటారేమో. రాకపోవటం మంచిది" అందామె.

"ఏమైనా ఎందుకనాలి? అంటే నేను

## యం. పార్థసారధి

తరువాత్తరువాత నాదగ్గర్నుంచి నవలలూ అవీ తీసుకొనేది. మరుసటి నెలలో, మేం హద్దు మీరి ప్రవర్తిస్తున్నామని, ఆమె తండ్రి వాళ్ళింట్లోంచి వెళ్ళిపొమ్మనేదాకా మేం పరస్పరం ఆకర్షింపబడుతున్నామని తెలియలేదు.

ఆ తరువాత నేను మరో వీధిలో మకాం పెట్టాను. ఐనా మేం అప్పుడప్పుడు కలుసుకునేవాళ్ళం. ఆమె ఆర్టుగురించి లెక్చర్లిచ్చేది. ఆమె అట్లా ఉద్రేకంగా మాట్లాడుతోంటే రకరకాలుగా వుబ్బుతూ, సంకోచం చెందే అవయవాలు, ఆమె కళ్ళలోని ఏదో ఆవేదన నన్ను ఆకట్టేది.

ఓనాడు ఆమె తన చిన్ననాటి కథ చెప్పింది. తన స్నేహితురాళ్ళు అంటూ కనీసం ఓ ఇరవై మంది పేర్లు చెప్పింది. వాళ్ళ వయస్సు, ఇంటి విషయాలు. వాళ్ళ అడ్రసులూ చెప్పటంతో నాకు విసుగు మొదలైంది. నోరు ఆనాటిలా గాభరాగా పరుగెత్తిరాను. మాకు బోలెడు డబ్బుంది. మా నాన్నను ఒప్పించగలను. నీ యిష్టం వుండనే వుంది. కులం కూడా అభ్యంతరం లేదు. ఇంకేం కావాలి. పెళ్ళి నిశ్చయం కావటానికి" అన్నాను.

"చూడండి. మేం బీదవాళ్ళం" అందామె కపటంగా.

"అదేనా, అడ్డంకు?" అన్నాను.

నెమ్మదిగా వాళ్ళింటిదాకా నడిచాం: అప్పుడు మొదలెట్టింది అసలు విషయం.

"నాకోసం ఇంకొకరు వలవేశారు. అతడు చాలా రోజుల్నించీ ఎసరు పెట్టుకుని వున్నట్లుంది..." అంటూ.

నాకేం తోచలేదు. వూఁ కొట్టాను.

"అతడు మాకన్నా ముందున్న ఈ యింటి యజమాని కొడుకు. మీరు వెళ్లింతర్వాత మీ గది

( మిగతా 84 వ పేజీలో )

వెళ్దామని' మరొకరు ప్రాణం తీసేవారు. వారి పవిత్రమైన కోరికను మన్నించకపోతే వారి ప్రేమ తనకు ఎక్కడ దూరమవుతుందోనని వెంట బయల్దేరేవాడు.

మెడిసిన్లో చేరబోయే ముందు ఏ ప్రేమ వాసనైతే గుభాళించి అంజి నాసికా పుటాలను అంటి వుందో, తీరా చేరాక లేబొరేటరీల్లో కొట్టే ఆసిడ్ వాసనలకు అదే ప్రేమ సౌరభం వికసించినట్టు అనుభవాన్ని పొందేడు.

అబ్బిగాడు - అనగా అంజి సన్నిహితుల్లో ముఖ్యుడు 'ఓరే అంజీ నువ్వెంత అదృష్ట వంతుడివిరా?!' అన్నాడొక రోజున.

"ఎందుకని ? -"

( 81 వ పేజీ తరువాయి )

లోనే అతను అద్దెకు చేరాడు. అతడు నాతో ఎన్నడూ మాట్లాడాలని ప్రయత్నించ లేదు. నేనూ అతణ్ణి ఆకర్షించాలనుకోలేదు. కాని అతని ఆ లక్ష్యం నాకు అతడిమీద కోపం ఎక్కువ చేసింది" అంది.

"మనం గడిపినరాత్రులు మరచిపోయావా?" అన్నాను కసిగా.

"మాం రాసిన "ఎపిసోడ్" అనే కథ జ్ఞాపకం వుందా మీకు" అంది.

"ఊ" అన్నాను.

'రెండేళ్ళ విరహం తరువాత ఫ్రెడ్ మాన్సస్ ఎందుకట్లా విముఖుడైనాడు తన ప్రేయసిపట్ల?" అంది.

"ఏమో ! ఎందుకో? ఐనా కథకూ, నీకూ ఈ విషయానికీ సంబంధం ఏమిటి ?" అన్నాను.

"మాం డెపిక్ట్ చేసిన ఆ సైకాలజీ చాలా వాస్తవం. ప్రస్తుతం నేనంతే అనుకుంటాను" అంది.

"ఎందుకీ దొంగ సమర్థనలు? అసలు సంగతి చెప్పు" అన్నాను.

"డాక్టరు చెప్పిన అసలు సంగతి, నాకు మూడో నెల" అంది.

ఇల్లు చేరాం. మాధవమూర్తి కనిపించాడు నా గదిలో. మరో కథ మొదలైంది.

★

"తరతరాలుగా తిన్నా తరగిపోని ఆస్థి మీ నాన్న నీకిచ్చివెళ్ళాడు. రోజుకో అమ్మాయిని ఎంచక్కా కార్లో కూర్చోబెట్టుకు తిప్పగలవు. అయినా మెడిసిన్లో వుండే డిమాండు మా కెక్కడుందోయి ? !"

"ఏడిసినట్టే వుంది. నేను అట్లాగే అనుకునే వాడిని. తర్వాతగాని తెలిసిందిగాదు. దూరపు కొండలు నునుపని."

'అదిగాదురా! నేను చూశు. ఎన్ని రోజులు గ తవిస్తున్నాను? మచ్చుకో అమ్మాయైనా నన్ను ప్రేమించిందీ?'

'అబ్బా? ఎంత నిరాశ!: అసలు మనం కావాలనుకుంటే ఛస్తే ఏ అమ్మాయీ ప్రేమించదు: సరికదా పేద్దపోజు పెట్టేస్తుంది, అందుకని .."

"ఆ(...అందుకని, ఆ చిట్కా ఏమిటో నాకూ చెప్పరా బ్రదర్ !—"

"చూడు అబ్బిగా! ప్రేమించేందుకు కొన్ని అర్హతలు కావాలి. అంటే మాంచి అప్టుడేట్ మోడల్‌కారు, జేబునిండా మందుగుండు సామాను వగైరా వుండాలి !—"

"ఓస్, అంతేగదా! అవన్నీ నాకున్న క్వాలిఫికేషన్సే !— మరి నా ఖర్మ మిట్లా కాలిందేం ? !—"

"అంతటితో సరిపోదు, మాట చమత్కారం- మరికొందరికి అందం ప్రాధాన్యం. కొంతమంది కవిత్వం వ్రాసే వాళ్ళను ప్రేమిస్తారు. కాబట్టి నేచెప్పిన వాటిల్లో ఏక్వాలిఫికేషన్లు నీకున్నాయో ఆలోచించుకో !"

'నాకున్నదల్లా సహృదయం'

బోడిహృదయం ఎవడిక్కావాలోయ్, అది అందరి దగ్గరా వుంది. ఎవరి దగ్గరాలేని దేదైనా నీ వద్దవుంటే చెప్పు !"

"ఓ విషయం అడుగుతాను. మీ డాక్టర్లకు కోపం రాదుగదా ? !—"

"అడగవోయ్. కోప తాపాలను చంపుకుని పేషన్సు పెంచుకున్నవాడే డాక్టరు."

"అసలదే మీ దగ్గరలేదు. పైగా మీ డాక్టర్ల కున్నంత నీటు, నిక్కు మరెవ్వరికీ వుండదు."

"అదా ! చూశు. అసలు మెడిసిన్ అనే